7

సాక్షి
బాపట్ల

మంగళవారం । 30 । ఏప్రిల్ । 2024





పొన్నూరు ఐలాండ్ సెంటర్‌లో బస్సుకు ఎదురేగి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న జనసందోహం

సాయంత్రం 4:39 గంటలకు ..

గుంటూరు జిల్లా పొన్నూరులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు హాజరైన అశేష జనసందోహంలో ఓ భాగం





ప్రణమిల్లిన పొన్నూరు

మేనిఫెస్టో ప్రకటించాక తొలిసారి పొన్నూరు విచ్చేసిన సీఎం వైఎస్ జగన్‌కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

- 42 డిగ్రీల ఉష్ణోగ్రతలో సైతం తరలివచ్చిన జనసందోహం
- అంచనాకు మించి ప్రజలు రావడంతో కిటకిటలాడిన పొన్నూరు పట్టణం
- మోసపూరిత పాలనకు, సుపరిపాలనకు తేడా చూడాలన్న జగన్
- 175 అసెంబ్లీ, 25 పార్లమెంటు స్థానాలను గెలిపించేందుకు సిద్ధమేనా అన్న పిలుపునకు 'సిద్ధం సిద్ధం' అంటూ ప్రతిస్పందించిన జనసందోహం
- మురళన్న మంచివాడు...రోశయ్య అన్న సౌమ్యుడు అంటూ అభ్యర్థులను సభకు పరిచయం చేసిన ముఖ్యమంత్రి
- రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేసి ఇద్దరినీ గెలిపించాలని పిలుపు

ఎన్నికల మేనిఫెస్టో ప్రకటన అనంతరం తొలిసారి జిల్లాకు వచ్చిన
సీఎం వైఎస్ జగన్‌కు పొన్నూరు ప్రజలు పట్టాభిషేకం చేశారు....
పేదల కన్నీళ్లు తుడిచేలా.. పండుటాకులకు నిండు భరోసా నిచ్చేలా..
అక్క చెల్లెమ్మలకు మరింత ఆర్థిక ఆసరా కల్పించేలా..
చిన్నారులు, యువత భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేలా..
పేదలకు మరింత మేలు చేసేలా.. సంక్షేమ జెండా సగర్వంగా ఎగిరేలా..
ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా..జనత కలలు సాకారం చేసేలా
రూపొందించిన మేనిఫెస్టోకు పెద్దఎత్తున తరలివచ్చిన జనసందోహం
తమ హర్షధ్వానాలతో ఆమోదం తెలిపింది.
ఐదేళ్లలో జన బతుకులు మార్చి..సంక్షేమాభివృద్ధితో అండగా నిలిచిన
జగనన్న వెంటే ఉంటామని ప్రతిన బూనారు..
బూటకపు వాగ్దానాలకు మోసపోమని.. ఇప్పటికీ.. ఎప్పటికీ
మా నమ్మకం నువ్వే జగన్ అంటూ ప్రణమిల్లారు.



గుంటూరు లోక్‌సభ అభ్యర్థి కిలారి వెంకటరోశయ్య, పొన్నూరు అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణలను సభకు పరిచయం చేస్తున్న సీఎం

సాక్షి ప్రతినిధి, గుంటూరు: పొన్నూరు జనసంద్రమైంది. 42 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయినా తమ నేతపైన ఉన్న అభిమానంతో ఎండను లెక్క చేయలేదు. అభిమానం ముందు సూరీడు చిన్నబోయాడు. మధ్యాహ్నం మూడు గంటలకు సభ అని ప్రకటించినా ఉదయం నుంచే నియోజకవర్గం నలు మూలల నుంచి అభిమానులు తరలివచ్చారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్నంత సేపు అభిమానుల కేరింతలతో పొన్నూరు మార్మోగింది. సెంటర్ నిండిపోవడంతో అభిమానులు భవనాలపైకి ఎక్కి సీఎం ప్రసంగాన్ని విన్నారు. తీన్మార్ డప్పులతో వివిధ వార్డుల నుంచి పార్టీ కార్యకర్తలు ఊరేగింపుగా తరలి వచ్చారు. కల్లుగీత కార్మికులు తాటిచెట్టును ట్రాక్టర్‌కు కట్టి ఊరేగింపుగా వచ్చారు. వైఎస్సార్ సీపీ జెండాలు రెపరెపలాడాయి. హెలిప్యాడ్ నుంచి పొన్నూరు అంబేడ్కర్ సెంటర్ వరకూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ రోడ్‌షో నిర్వహించారు. జై జగన్ నినాదాలతో శ్రేణులు హెలిప్యాడ్ నుంచి సభ జరిగే ప్రాంతం వరకూ కాన్వాయ్ వెంట జనం పరుగులు తీశారు.



వైఎస్సార్ సీపీ గుర్తు ఫ్యాన్‌ను చూపుతున్న సీఎం

58 నెలల సుపరిపాలన..

పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో అశేష అభిమానసంద్రాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. 14 సంవత్సరాల మోసపూరిత పాలనకు, 58 నెలల సుపరిపాలనకు తేడా చూడాలని జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. చంద్రబాబు నన్ను బచ్చా అంటున్నాడు, నేను బచ్చానే అయితే 14 సంవత్సరాల తన పాలనలో చేసిన మంచిని చూపించి ఓటు అడగడం మానేసి నన్ను తిట్టడమే పనిగా ఎందుకు పెట్టుకున్నాడని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. 58 నెలల జగన్ పాలనకు భయపడి రాష్ట్రంలోని అన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్నాడని జగన్ చెప్పినప్పుడు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ గెలవాల్సిందే. తగ్గదే లేదు సిద్ధమేనా అని జగన్ ప్రశ్నించినప్పుడు జనం సిద్ధమే అని నినాదాలు చేశారు. 'ఫ్యాన్ ఇంట్లో ఉండాలి? చెడు చేసిన సైకిల్ వీధిలో ఉండాలి. తాగేసిన గ్లాస్ సింక్‌లో ఉండాలి' అన్నప్పుడు జనం అవును.. అవును అంటూ పెద్ద ఎత్తున స్పందించారు.

మురళీ అన్న మంచివాడు..

పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మురళన్న(అంబటి మురళీకృష్ణ) మంచివాడు, సౌమ్యుడు. మీకు మంచి చేస్తారన్న నమ్మకం, విశ్వాసం ఉంది. పార్లమెంట్ అభ్యర్థిగా రోశయ్య అన్న పోటీ చేస్తున్నాడు. మంచి వాడు సౌమ్యుడు, మాటలు కొంచం కటువుగా అనిపించినా మనస్సు వెన్న. మీ చల్లని దీవెనలు, ఆశీస్సులు రోశయ్య, మురళీలపై ఉంచాలని కోరారు.

పొన్నూరు.. సిద్ధమా..

పొన్నూరు సిద్ధమా అంటూ ముఖ్యమంత్రి ప్రసంగం ప్రారంభించడంతో అభిమానుల కేరింతలతో ఆ ప్రాంతం మార్మోగింది. పోయే కాలం వచ్చినప్పుడు విలన్‌లందరికి హీరో బచ్చాగాడిలా కనిపిస్తాడు... అయ్యా చంద్రబాబు.. నువ్వు బచ్చా అంటున్నా నేను ఇంటింటికి మంచి చేసి ఎన్నికల్లో ఒంటరిగా ధైర్యంగా నిలబడి ఓటు అడుగుతున్నా నువ్వు బచ్చా అన్న ఈ జగన్ ఇంటింటికి మంచి చేసి ఒంటరిగా నిలబడి ధైర్యంగా అడుగుతా ఉన్నాడు. మరి 14 ఏళ్ల సీఎం అంటావు, మూడు సార్లు సీఎంగా చేశానంటావు, మరీ నీ పేరు చెబితే ఏ పేదవాడికైనా కూడా ఒక్కంటంటే మంచి గుర్తుకు వస్తుందా అని ప్రశ్నించినప్పుడు జనం నుంచి మంచి స్పందన లభించింది.



వైఎస్సార్ సీపీ జెండాతో చిన్నారి

హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి ఘనస్వాగతం లభించింది. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, వైఎస్సార్ సీపీ రీజినల్ కోఆర్డినేటర్ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే), గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాళి గిరి, గుంటూరు తూర్పు అభ్యర్థి షేక్ నూరిఫాతిమాలతోపాటు గుంటూరు డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, పలు కార్పొరేషన్ల చైర్మన్‌లు సీఎంకు స్వాగతం పలికినవారిలో ఉన్నారు.

నిరంతరం మోసం చేసే వ్యక్తి చంద్రబాబు

వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ పెత్తందార్లకు, పేదలకు జరిగే యుద్ధంలో ప్రజలంతా పేదల పక్షమైన వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారని అన్నారు. చంద్రబాబు తన 14 ఏళ్ల పాలనలో ఏ రోజైనా సామాన్య ప్రజలకు మంచి చేశాడా అని మండిపడ్డారు. పెత్తందార్లకు మేలు చేయడమే తప్ప పేద ప్రజలకు మంచి చేసిన చరిత్ర చంద్రబాబుకు లేదన్నారు. ప్రజలను నిరంతరం మోసం చేసే వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గల్లా జయదేవ్ 10 ఏళ్లు ఎంపీగా ఉన్నా ప్రజలెవరికీ కనిపించని నేతగా చరిత్రకెక్కాడని అన్నారు. ఇప్పుడు మళ్లీ డబ్బుల మూటతో వచ్చిన అమెరికా నేత పెమ్మసానిని తెచ్చి ప్రజల్ని మోసగించేందుకు చంద్రబాబు సిద్ధమయ్యాడని దుయ్యబట్టారు. డబ్బుందన్న అహంకారంతో ఉన్న పెమ్మసానికి గుంటూరు మిర్చిదెబ్బ చూపిస్తానని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది సీఎం వైఎస్ జగన్ వేస్తున్నారని అన్నారు. పేదరికం నిర్మూలన జరిగేంత వరకు జగన్ ముఖ్యమంత్రిగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో జనరంజకంగా ఉందని అన్నారు.

– కిలారి వెంకట రోశయ్య

పొన్నూరులో గెలుపు తథ్యం

వైఎస్సార్ సీపీ పొన్నూరు అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆర్థికాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో అవినీతి లేని పాలన అందిస్తానని తెలిపారు. కాపు సామాజిక వర్గం అత్యధికంగా ఉన్న పొన్నూరులో తన గెలుపు తథ్యమని అన్నారు. వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి రాగానే ధూళిపాళ్ల నరేంద్ర జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. నరేంద్ర అవగాహన లేని రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించారు. వచ్చే ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి రోశయ్యను, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

– అంబటి మురళీకృష్ణ

చంద్రబాబు మోసాల నిగ్గదీతపై విశేష స్పందన..

2014లో ఇంటింటికి చంద్రబాబు నాయుడు సంతకం చేసి పంపిన పాంప్లేట్‌లో ముఖ్యమైన హామీ రైతు రుణమాఫీ అంటూ మొదటి సంతకం చేస్తానన్నాడు. రూ. 87,612 కోట్లు రుణ మాఫీ జరిగిందా అని అడుగుతా ఉన్నా అన్నప్పుడు జనం లేదు.. లేదు.. అని పెద్దపెట్టున నినదించారు. ఇదే చంద్రబాబు నాయుడు సంతకం పెట్టి ఆయన చేసిన రెండో హామీ పొదుపు సంఘాల రుణాలన్ని రద్దు చేస్తానన్నాడు. మరి రూ. 14,205 కోట్లు పొదుపు సంఘాలకు సంబంధించిన రుణాలు, ఇందులో ఒక్క రూపాయి అయినా మాఫీ చేశాడా అని అన్నప్పుడు లేదు.. లేదు అంటూ జనం నినదించారు. మూడో హామీ అంటూ ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మి పథకం కింద రూ. 25వేలు బ్యాంకుల్లో డిపాజిట్ చేస్తామన్నాడు. కనీసం ఒక్క రూపాయి అయినా చేశాడా అని అన్నప్పుడు అస్సలు లేదు.. లేదు అంటూ చేతులు ఊపుతూ మరీ జనం ప్రతిస్పందించారు. ఇంటింటికి ఉద్యోగం.. ఉద్యోగం ఇవ్వలేకపోతే నెలనెలా రూ.2వేలు నిరుద్యోగ భృతి అని ఈ పెద్ద మనిషి చెప్పాడు. ఐదు సంవత్సరాలు అంటే 60 నెలలకు.. నెలకు రూ. 2వేలు అంటే ప్రతి ఇంటికి రూ. 1.20 లక్షలు ఇచ్చాడా అని అడుగుతా ఉన్నాను.. అంటూ చంద్రబాబు మోసాల గురించి ప్రశ్నించినప్పుడల్లా జనం తమ రెండుచేతులను అడ్డంగా ఊపుతూ చంద్రబాబు మోసం చేశాడంటూ కేకలు పెట్టారు. ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తానన్నాడు, మీ పొన్నూరులో కనిపించిందా.. అన్ని ప్రశ్నించగా జనం లేదంటూ చేతులూపారు.



సీఎం వైఎస్ జగన్‌ను ఫొటో తీసుకుంటున్న యువకులు



సభ వద్ద జయహో జగన్ అంటూ మహిళల నినాదాలు



అంబటి ప్లకార్డులను చూపుతున్న చిన్నారులు



175 కి 175 సిద్ధమంటూ చేతులెత్తి జైకొడుతున్న జనసందోహం



అంబటి ప్లకార్డుతో ఓ వృద్ధురాలు

క్లుప్తంగా

జనం మెచ్చిన నాయకుడు జగనన్న

చీరాల అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్



చీరాల అర్బన్: జనం మెచ్చిన నేత జగనన్నను మళ్లీ ఆశీర్వదించి, గెలిపిస్తే సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వస్తాయని చీరాల వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 11వ వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి బృహత్తర పథకాలు అందించిన జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో చీరాల నియోజకవర్గంలో అన్ని వర్గాల అభ్యున్నతికి, అభివృద్ధితో పాటుగా ప్రజల సంక్షేమానికి అండగా నిలిచామని పేర్కొన్నారు. గొప్ప పథకాలు అందించి ప్రజల జీవన ప్రమాణాలు మార్చిన సీఎం జగనన్నకు అందరం అండగా నిలవాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నా, పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలన్నా జగనన్న వల్లే సాధ్యమవుతుందని వివరించారు. గత ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టోలో అంశాలను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని తెలిపారు. జగన్ చేసింది చెప్పుకోవడానికి ఎన్నో పథకాలు ఉన్నాయని, అదే చంద్రబాబు చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక్క పథకం లేదని విమర్శించారు. వచ్చేనెల 13న జరగనున్న ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపీ నందిగం సురేష్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బి.జైసన్‌బాబు, వార్డు కౌన్సిలర్ తోకల అనిల్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



బాపట్ల ఎంపీ, వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ సామాన్య వ్యక్తిలా టిఫిన్ చేస్తూ పలువురి దృష్టిని ఆకర్షించారు. అమృతలూరు మండలం కూచిపూడి ప్రచారానికి వెళుతూ మార్గంమధ్యలో చావలిలో సోమవారం సాయంత్రం ఓ టిఫిన్ సెంటర్ వద్ద ఆగారు. సిబ్బందికి టిఫిన్ ఇప్పించి, తాను కూడా చేశారు. అక్కడ నుంచి కూచిపూడి ప్రచారానికి వెళ్లారు. –భట్టిప్రోలు

ప్రచార పర్వం



కర్లపాలెం మండలంలోని పాతనందాయపాలెం పంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో సోమవారం సాయంత్రం ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ ఎన్నికల ప్రచారం చేశారు. . బాపట్లను జిల్లా చేసిన జగనన్నకు ఎమ్మెల్యేగా కోన రఘుపతిని, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించి కానుకగా ఇద్దామని ప్రజల్ని కోరారు. –కర్లపాలెం



మండలంలోని తాటివారిపాలెం, బొల్లాపల్లి గ్రామాల్లో సోమవారం సాయంత్రం పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా మన గడప ముంగిటకే అందిస్తున్న సీఎం జగనన్నను మళ్లీ ఒకసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. – మార్టూరు

చెప్పింది చేసిన ఏకైక ప్రభుత్వం

ఎన్నికల ప్రచారంలో పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ, ఎంపీ నందిగం సురేశ్

మార్టూరు: గత ఐదేళ్లలో చెప్పింది చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీదేనని బాపట్ల ఎంపీ నందిగం సురేశ్ పేర్కొన్నారు. మండలంలోని బొబ్బేపల్లి, రాజుగారిపాలెం గ్రామాల్లో సోమవారం ఆయన పర్చూరు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసిన ప్రతి ఒక్కరూ ఆయన్ను గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలను మరలా కొనసాగిస్తూ సీఎం విడుదల చేసిన నూతన మేనిఫెస్టోను పరిశీలించాలని కోరారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా తనను, ఎమ్మెల్యే అభ్యర్థిగా యడం బాలాజీని సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సురేశ్ కోరారు.

గ్రామీణ స్వరాజ్యాన్ని స్థాపించాం

పర్చూరు అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ మాట్లాడుతూ కళ్ల ముందు నిత్యం కనిపిస్తున్న గ్రామ సచివాలయాలు, వలంటీరు వ్యవస్థ, నాడు–నేడు తదితర అభివృద్ధి కార్యక్రమాల్లో గ్రామీణ స్వరాజ్యాన్ని స్థాపించిన సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి వారు వీధి వీధినా రెండు గ్రామాలలో పర్యటించి ఓటర్లను కలిశారు. కార్యక్రమంలో బబ్బేపల్లి, రాజుగారిపాలెం, సర్పంచులు తాళ్లూరి లావణ్య, ఉప్పలపాటి తిరుపతిరాజు, ఎంపీటీసీ సభ్యులు దండా హరిబాబు, కల్లేపల్లి శ్రీనివాసరావు, తాళ్లూరి కోటేశ్వరరావు, సాదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పూనూరు మేస్త్రి వీరయ్య పాల్గొన్నారు.



రాజుగారిపాలెంలో ప్రచారం చేస్తున్న ఎంపీ అభ్యర్థి నందిగం సురేశ్, అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

సోపిరాలలో తెలుగుదేశానికి భారీ షాక్

చినగంజాం: తెలుగుదేశానికి కంచుకోటగా ఉన్న మండలంలోని సోపిరాల గ్రామంలో ఆ పార్టీకి భారీ షాక్ తగిలింది. గత 40 ఏళ్లుగా ఇక్కడ టీడీపీకి మెజార్టీ వస్తోంది. ఇప్పుడు పర్చూరు నియోజకవర్గ అభ్యర్థిగా యడం బాలాజీ రావడంతో ఇక్కడ పరిస్థితి మారిపోయి వైఎస్సార్ సీపీకి అనుకూలంగా మారింది. ఎంపీటీసీ సభ్యుడు ఆమంచి వెంకట సుబ్బారావు నేతృత్వంలో సుమారు 50 కుటుంబాలు బాలాజీ సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరాయి. రాబోయే ఎన్నికల్లో తామంతా ఐకమత్యంగా ఉండి బాలాజీని మెజార్టీతో గెలిపించుకుంటామని ఈసందర్భంగా వారు హామీ ఇచ్చారు. చీరాల పార్టీ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు పర్వతరెడ్డి వెంకయ్య, తుమ్మలపెంట బ్రహ్మయ్య, పర్వతరెడ్డి రాము, గోగన నాగరాజు, గంటా నాగరాజు, గంటా నాని, పల్లపోలు నాగరాజు, మెట్టు శ్రీనివాసరావు, నరహరి మల్లికార్జునరావు, గంటా శ్రీను, శిఖరం సుబ్బారాయుడు, చెరుకూరు బ్రహ్మయ్య, కూనపరెడ్డి వెంకటేశ్వర్లు, రాయిని నాగరాజు, పల్లపోలు బ్రహ్మయ్య, గంటా సురేష్, రాయని ప్రసాద్,పల్లపోలు శ్రీకాంత్, పల్లపోలు సుధాకర్, పల్లపోలు శివకుమార్ తదితరులు పార్టీలో చేరారు. వారికి అభ్యర్థి బాలాజీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎస్. రామకృష్ణ, అనుమాలశెట్టి శ్రీరామకృష్ణ, తుమ్మలపెంట బాపయ్య పాల్గొన్నారు.



సోపిరాలలో పార్టీలో చేరిన పలు కుటుంబాలు

చంద్రబాబు సూపర్ సిక్స్ పెద్ద మోసం

అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి

సంతమాగులూరు (అద్దంకి): తెలుగుదేశం పార్టీ మేం సూపర్ సిక్స్ పథకాలు పెద్ద మోసమని, చంద్రబాబు మాయలో పడొద్దని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిశీలకుడు మారం వెంకారెడ్డితో కలసి ఆయన సోమవారం మండలంలోని సజ్జాపురం, సాయంత్రం సంతమాగులూరులోని ఎస్సీ కాలనీలో ఎన్నికల ప్రచారం చేశారు. తమ గ్రామానికి వచ్చిన అభిమాన నాయకుడు హనిమిరెడ్డిని గ్రామస్తులు సొంత బంధువులా ఆదరించారు. 'తామంతా నీ వెంటే హనిమిరెడ్డి అన్నా' అంటూ స్త్రీలు, పిల్లలు, పెద్దలు, వృద్ధులు ఆయన వెంట నడిచారు. గ్రామంలో ప్రతి గడపకు హనిమిరెడ్డి వెళ్లారు. ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాలు, వాటిని అమలు చేసిన విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు సూపర్ సిక్స్‌ను చూసి మోసపోతే తరువాత చంద్రబాబు ఇంద్రజాలాన్ని చూపిస్తాడని సూచించారు. మాయ మాటలు నమ్మవద్దని చెప్పారు. గతంలో ఒకసారి నమ్మినందుకు ఇచ్చిన హామీల్ని నెరవేర్చలేదని గుర్తు చేశారు. జన్మభూమి కమిటీల్ని ఏర్పాటు చేసి పథకాలు సామాన్యులకు చేరకుండా ఎలా అడ్డుకున్నాడో అందరికీ తెలిసిన విషయమేనని తెలిపారు. ఈసారి వలంటీర్లపై విషం కక్కి, అది కుదరక పోయే సరికి మళ్లీ మాట మార్చి, తానూ ఆ వ్యవస్థను పెడతానని చెబుతున్నాడని విమర్శించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ తెచ్చుకుందామని పిలుపునిచ్చారు.



మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న చిన హనిమిరెడ్డి

కుట్రతో కూటమి

ప్రజా బలం ఉన్న సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించలేక, బీజేపీ, జనసేనతో కలసి చంద్రబాబు పొత్తు పెట్టుకున్నాడని తెలిపారు. ఏ పార్టీతో పొత్తు పెట్టుకున్నా, ఎవరితో కూటమి కట్టినా వైఎస్సార్ సీపీ వైపు ప్రజలంతా ఉన్నారని హనిమిరెడ్డి పేర్కొన్నారు. ప్రజా బలం ముందు కూటములన్నీ చిత్తు కాక తప్పదన్నారు. ప్రజలంతా బాబు మాయమాటలు నమ్మకుండా వైఎస్సార్ సీపీకి ఓటు వేసి మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిగా, తనను అద్దంకిలో ఎమ్మెల్యేగా, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థిగా నందిగం సురేశ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు వరం

వేమూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు

మండూరు(వేమూరు): ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు వరమని వైఎస్సార్ సీపీ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. చుండూరు మండలంలోని మండూరు, చినగాదెలవర్రు, పెదగాదెలవర్రు, కారుమూరి వారిపాలెం గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి కుటుంబాన్నీ కలిశారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిపిస్తే వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలను మళ్లీ అమలు చేస్తారని తెలిపారు. ఆయన సంక్షేమ పథకాలను కులాలు, మతం, పార్టీ చూడకుండా అందించడం వల్ల ప్రజలు వైఎస్సార్ సీపీ వైపు మొగ్గ చూపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు అన్నపురెడ్డి రఘురామిరెడ్డి, గ్రామ సర్పంచ్ ఉయ్యూరి అప్పిరెడ్డి, కొండా శివప్రసాద్‌రెడ్డి, కారుమూరి వెంకటరెడ్డి, దాది సుబ్బారావు, జాలాది రూబేను, గాదె శివరామకృష్ణారెడ్డి, తమ్మా బసివిరెడ్డి, సుబ్బారెడ్డి, తాడిశెట్టి శ్రీనివాసరావు, రెడ్డి రాజేంద్ర, సీనియర్ న్యాయవాది గాజులవర్తి ప్రభాకరరావు, పగడల సునీల్, పిల్లి కిశోర్, జల్లి మోహనరావు, జొన్నకూటి రమాదేవి, ఎంపీటీసీ సభ్యురాలు సూర్యప్రభ, దార మాణిక్యరావు, తాడిశెట్టి నాగరాజు, గాజులవర్తి కోటేశ్వరరావు, గాజులవర్తి ప్రభాకరావు, గాజులవర్తి దాసు, మూల్పూరు స్వామి, రత్న మంజూరి, తాడిశెట్టి గోపి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో అశోక్‌బాబు

ఎన్నికల కోడ్ పట్టని అధికారులు



మేదరమెట్ల: ఎన్నికల కోడ్ వచ్చి నెల గడుస్తున్నా రాజకీయ నాయకుల శిలాఫలకాలకు ముసుగులు వేయాల్సిన అధికారులు మాత్రం పక్షపాత వైఖరిని కొనసాగిస్తున్నారు. దీనికి ఉదాహరణగా కొరిశపాడు మండలం పమిడిపాడు పంచాయతీ పరిధిలో గల కనగాలవారిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహం ముసుగు వేయకుండా దర్శనమిస్తోంది. ఇదేమి పరిస్థితి అంటూ పలువురు అధికారుల్ని విమర్శిస్తున్నారు.

సమస్యాత్మక గ్రామాలపై దృష్టి పెట్టాలి

పరిశీలకుడు కెప్టెన్ అయ్యప్ప

బల్లికురవ: సమస్యాత్మక గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసు శాఖను బాపట్ల పార్లమెంట్ పరిశీలకుడు కెప్టెన్ ఎం.ఎ. అయ్యప్ప ఆదేశించారు. బల్లికురవ మండలంలోని వేమవరం, సంతమాగులూరు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లు, పోలీసు స్టేషన్‌లు, చెక్‌పోస్టులను సోమవారం ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. రెండు మండలాల గ్రామాల్లో వెబ్ సీసీ కెమెరాల పనితీరు గురించి సంతమాగలూరు సీఐ నరసింహారావును అడిగి తెలుసుకున్నారు. రెండు మండలాలోని 18 సమస్యాత్మక గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో వెబ్ కెమెరాలతో పాటు, సమస్యాత్మక గ్రామాల్లో కెమెరాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమస్యాత్మక గ్రామాల్లోని పోలింగ్ బూత్‌ల్లో భద్రతా దళాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆయన దృష్టికి తెచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఓటర్లలో మనోధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత పోలీసులపై అయ్యప్ప సూచించారు. కార్యక్రమంలో సంతమాగులూరు ఎస్ఐ సురేష్, బల్లికురవ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వేమవరంలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న కెప్టెన్ అయ్యప్ప

జిల్లాలో ఓటర్ల తుది జాబితా విడుదల

వివరాలు వెల్లడించిన కలెక్టర్ రంజిత్‌బాషా

బాపట్ల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్ బాషా విడుదల చేశారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో 6,29,794 మంది పురుష ఓటర్లు, 6,61,841 మంది మహిళా ఓటర్లు, 81 మంది ఇతర ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. జిల్లాలో మొత్తంగా 12,91,716 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారన్నారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలతో కలుపుకొని మొత్తం 104 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని వివరించారు. మే 13న ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని 1,510 పోలింగ్ కేంద్రాల్లో 337ను సమస్యాత్మకమైనవిగా గుర్తించామని వివరించారు. మొత్తంగా 68శాతం పోలింగ్ కేంద్రాలలో అంటే 1,030 పోలింగ్ కేంద్రాలలో వీడియోగ్రఫీ, వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లను నియమిస్తామని చెప్పారు. సంతనూతలపాడు నియోజకవర్గంలోని 128 పోలింగ్ కేంద్రాలలోనూ పై విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. నూతనంగా ప్రవేశపెట్టిన హోమ్ ఓటింగ్ కొరకు దివ్యాంగులు, 85 సంవత్సరాలు దాటిన వారి నుంచి 955 దరఖాస్తులు అందాయని వెల్లడించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ వకుల్ జిందాల్

కట్టుదిట్ట భద్రత

ప్రశాంతమైన వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భారీ స్థాయిలో పోలీస్ బలగాలను మోహరిస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. పాత నేరస్తులను, రౌడీలను, అల్లర్లు సృష్టించడానికి అవకాశం ఉన్న మొత్తం 10,287 మందిని ఇప్పటి వరకు బైండోవర్ చేశామని చెప్పారు. మే 13న జరగనున్న ఎన్నికలకు సుమారు 3,500 మంది పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు రూ.4.77కోట్ల విలువైన నగదు, వస్తువులు, అక్రమ మద్యం, ఆభరణాలు, బహుమతులు సీజ్ చేసినట్లు వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్. సత్తిబాబు పాల్గొన్నారు.

అసెంబ్లీల వారీగా ఓటర్లు జాబితా ఇలా

అసెంబ్లీ	పురుషులు	స్త్రీలు	ఇతరులు	మొత్తం
వేమూరు	95587	1,01,855	16	1,97,458
రేపల్లె	1,11,240	1,15,979	13	2,27,232
బాపట్ల	92,803	98,112	10	1,90,925
పర్చూరు	1,11,865	1,17,462	6	2,29,333
అద్దంకి	1,19,570	1,24,475	12	2,44,057
చీరాల	98,729	1,03,958	24	2,02,711
జిల్లా మొత్తం	6,29,794	6,61,841	81	12,91,716
సంతనూతలపాడు	1,05,497	1,09,137	4	2,14,638
పార్లమెంటు మొత్తం	7,35,291	7,70,978	85	15,06,354

జిల్లాలో నియోజకవర్గాల వారీగా పోటీలో ఉన్న అభ్యర్థులు

బాపట్ల: జిల్లాలోని బాపట్ల, వేమూరు, రేపల్లె, చీరాల, పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల వారీగా 104మంది అభ్యర్థులు అసెంబ్లీ స్థానాలకు పోటీల్లో ఉన్నారు.

నియోజకవర్గం	నామినేషన్లు	తిరస్కరణ	ఉపసంహరణ	తుది జాబితా
బాపట్ల (పార్లమెంటు)	20	3	2	15
వేమూరు	18	2	1	15
రేపల్లె	18	3	1	14
బాపట్ల	31	5	11	15
పర్చూరు	20	3	2	15
అద్దంకి	21	6	0	15
చీరాల	23	6	2	15
మొత్తం	151	28	19	104

అసత్య ప్రచారానికి దిగుతున్న ప్రతిపక్షాలు

వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కొండా శివప్రసాద్‌రెడ్డి



భట్టిప్రోలు: రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ 2.0 కార్డ్స్‌పై ప్రతిపక్షాలు అసత్య ప్రచారానికి దిగి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నాయని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి, భట్టిప్రోలు మండల ఎన్నికల పరిశీలకులు కొండా శివప్రసాద్ రెడ్డి (ఎస్పీ రెడ్డి) విమర్శించారు. ఆయన సోమవారం భట్టిప్రోలులో మాట్లాడారు. ఈ చట్టం తీసుకువచ్చింది తాము కాదన్నారు. వాస్తవంగా ఇంకా రాష్ట్రంలో అమలులోకి రాలేదని, గెజిట్ మాత్రమే జారీ చేసిందని తెలిపారు. అమలుకు అవసరమైన నిబంధనలు, మార్గదర్శకాలను ఇంకా జారీ చేయలేదని స్పష్టం చేశారు. పేదలకు పట్టాలు ఇచ్చినందుకు తమపై ఈర్ష్య పడి విపక్షాలు ప్రభుత్వంపై అసత్య ప్రచారానికి దిగుతున్నాయని విమర్శించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలు ఎలా అమలు చేశాయో జగన్ ప్రభుత్వం కూడా అలానే చేస్తుందని వివరించారు. దేశ వ్యాప్తంగా ఏకాభిప్రాయం వచ్చాకే ఈ చట్టం అమలవుతుందని గుర్తు చేశారు. ఇప్పటికే చుక్కల భూముల సమస్యను పరిష్కరించి రైతులకు అప్పగించినట్లు తెలిపారు.

టీడీపీకి గ్లాస్ గుర్తు టెన్షన్

పర్చూరు (చినగంజాం): తెలుగుదేశం పార్టీకి గ్లాస్ గుర్తు టెన్షన్ పుట్టిస్తోంది. జనసేన అభ్యర్థులు పోటీలేని చోట్ల స్వతంత్ర, లేదా ఇతర పార్టీలకు ఎన్నికల అధికారులు గుర్తులు కేటాయించారు. పర్చూరు అసెంబ్లీ నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న 15 మంది అభ్యర్థులకు గుర్తుల కేటాయింపులో భాగంగా ఐదో అభ్యర్థిగా జాతీయ సమసమాజం పార్టీ తరఫున పోటీ చేస్తున్న బాచిన రాంబాబుకు గ్లాస్ టంబ్లర్ కేటాయించారు. గ్లాస్ గుర్తు జనసేన పార్టీకి కేటాయిస్తుండటంతో ఓటర్లుకు కాస్తంత గందరగోళ పరిస్థితి ఏర్పడేందుకు అవకాశం ఉంది. కూటమి ఒప్పందంలో భాగంగా పర్చూరు నియోజక వర్గాన్ని తెలుగుదేశం పార్టీకి కేటాయించారు. ఆ పార్టీ గుర్తు సైకిల్‌కు వేయాల్సిన ఓటర్లు, జనసేన పార్టీ గుర్తుగా ప్రచారంలో ఉన్న గ్లాసు గుర్తుకు అభిమానం కొద్దీ ఓటు వేసే ప్రమాదం లేకపోలేదు. యథార్థంగా జాతీ సమ సమాజం పార్టీ అభ్యర్థికి ఈ విధంగా అదృష్టం కలిసొచ్చింది.

భారీ మెజార్టీతో బాలాజీ విజయం ఖాయం

చినగంజాం: పర్చూరు అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రావి రామనాథం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైపు ఉన్నారని, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆయనకు శ్రీరామరక్ష అని తెలిపారు. ఆయన చెప్పిందే చేసి తీరుతారని, ఈ విషయం గడచిన ఐదేళ్లలో రుజువైందని ప్రజలందరికీ తెలుసన్నారు. అందుకే వారంతా జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేసి తిరిగి గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.